క్లుప్తంగా

తల్లిపాలతోనే ఆరోగ్యం

టేకులపల్లి: తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్టు సులానగర్ సెక్టార్ సూపర్‌వైజర్ నిర్మల అన్నారు. బుధవారం టేకులపల్లి మండలం పెగళ్లపాడు గ్రామ పంచాయతీ పదమటిగూడెం అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో రమాదేవి, అంతోటి లీలాబాయి, బర్మావత్ మంగ, శ్రావణి, సావిత్రి పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడిగా నతానియేలు

జూలూరుపాడు: మండల పాస్టర్స్ కమిటీ నూతన అధ్యక్షుడిగా వేపూరి నతానియేలురాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం వినోభానగర్ బైబిల్ మిషన్ చర్చిలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గోరపుడి ఇసాక్, సెక్రటరీగా పాదిల సూరిబాబు, జాయింట్ సెక్రటరీగా కిరణ్‌నాయక్, ట్రెజరర్‌గా ఎబినేజర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కబీర్‌దాస్‌ను ఎన్నుకున్నారు.

కోడ్‌లను రద్దుచేయాలి

సింగరేణి(కొత్తగూడెం): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు కోరారు. సీఐటీయూ ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా బుధవారం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాపులో నల్లబ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో జి.రాజారావు, వై.వెంకటేశ్వరరావు, కె.సమ్మయ్య, ఎం.వెంకటేశ్వరరావు, గడువు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి సన్మానం

చుంచుపల్లి: మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి దంపతులకు బుధవారం పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం పక్షాన ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మల్లవరపు రాజేశ్, వెంకట్ పాల్గొన్నారు.

నేడు స్వాగత ర్యాలీ

సూపర్‌బజార్(కొత్తగూడెం): సుప్రీంకోర్టు నుంచి స్టేవచ్చిన అనంతరం తొలిసారిగా గురువారం కొత్తగూడెం వస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు ఘనస్వాగతం పలకనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. సుజాతనగర్ సరిహద్దు నాయకులగూడెం నుంచి సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండలాల మీదుగా కొత్తగూడెం మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

ఆప్ కన్వీనర్‌గా పాపారావు

పాల్వంచ: ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్‌గా చరపా పాపారావుదొర నియమితులయ్యారు. తెలంగాణ ఆప్ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆదేశాల మేరకు పాపారావుదొరను నియమించామని పార్టీ తెలంగాణ కోర్ కమిటీ సభ్యుడు నల్లమోతు తిరుమల్‌రావు బుధవారం వెల్లడించారు. పాల్వంచ మండలం కొత్తూరుకు చెందిన పాపారావుదొర అశ్వారావుపేట అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ ప్రస్తుతం జిల్లా ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు.

అన్ని రంగాల్లో ఎదగాలి

కొత్తగూడెంరూరల్: ఆదివాసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని జిల్లా ఆదాయపు పన్ను శాఖ అధికారి పొడియం బాలరాజు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగా సీతారాములు, తూము చౌదరి అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఆదివాసీ దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. పూనెం శ్రీనివాస్, నాగమణి, బాలకృష్ణ, పాపమ్మ, అనిత, తిరుమల, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, వీర్రాజు, శ్రీను, సీత, సత్యావతి, రాములమ్మ, కుమారి పాల్గొన్నారు.

వారి సేవలు మరువలేనివి..

సింగరేణి(కొత్తగూడెం): పర్యావరణ పరిరక్షణకు ఆదివాసీలు చేస్తున్న సేవలు మరువలేనివని సీపీపీ జీఎం జక్కం రమేశ్ పేర్కొన్నారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ప్రసంగించారు. బసవయ్య, హనుమంతరావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

సూపర్‌బజార్(కొత్తగూడెం): రెండో ఏఎన్‌ఎంలు బుధవారం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ నేతృత్వంలో బతుకమ్మ ఆటతో నిరసన తెలిపారు. తమను రెగ్యులర్ చేసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. నరాటి ప్రసాద్, ఎండీ సజ్జుబేగం, బానోత్ ప్రియాంక, బాలనాగమ్మ, పార్వతి, వెంకటమ్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ తీసుకెళ్లాలి

కొత్తగూడెంరూరల్: రాహుల్‌గాంధీ ప్రవేశపెట్టిన వరంగల్ డిక్లరేషన్, ప్రియాంక గాంధీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్‌ను గడపగడపకూ తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ కోరారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం బుధవారం నిర్వహించారు. జేబీ శౌరి, ధర్మారావు, నర్సింహారావు, సురేష్, భిక్షపతి పాల్గొన్నారు.

ప్రకటనకే పరిమితం..

- స్థాయి పెరిగినా.. సేవలు అంతంతే
- సుజాతనగర్‌లోని పీహెచ్‌సీలో అందని 24 గంటల వైద్యం
- సరిపడా వైద్యులు, సిబ్బంది లేక ఇక్కట్లు
- సాయంత్రం ఐదు దాటితే వైద్యం కోసం పరుగులు



సాయంత్రం ఐదు గంటలకు మూసివేసిన వైద్యశాల

సుజాతనగర్: సుజాతనగర్ పీహెచ్‌సీని 24 గంటల పాటు సేవలందించే ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినట్లు ప్రకటన వెలువడగానే మండల వాసులు సంతోషపడ్డారు. ఎప్పుడు ఏ ఆపద వచ్చినా వైద్యం అందుతుందని, జిల్లా కేంద్రానికి పరుగులు తీయాల్సిన పని లేదని ఆనందించారు. కానీ, ప్రకటనకు అనుగుణంగా వైద్యులు, సిబ్బందిని నియమించకపోవడంతో గతంలో మాదిరిగానే సాయంత్రం ఆస్పత్రి మూతపడుతోంది. దీంతో తమ ఆనందం మూన్నాళ్ల ముచ్చటేనా అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

ఎనిమిది గంటలే..

మండల కేంద్రంలోని ఆస్పత్రిలో గతంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యసేవలు అందేవి. అయితే, సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలో విస్తరించి ఉండగా.. ఆయా మండలాల్లోని 60 గ్రామాల ప్రజలకు వైద్యం అందించాల్సి ఉంటుంది. దీంతో పీహెచ్‌సీలో 24 గంటల పాటు వైద్యం అందించనున్నట్లు జూలై 1న ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ, ప్రస్తుతం కూడా ఎనిమిది గంటల పాటే వైద్యం అందుతోంది.

సౌకర్యాల లేమి

24 గంటల ఆస్పత్రిగా ప్రకటించిన అధికారులు అందుకు తగినట్లుగా సిబ్బందిని నియమించలేదు. ఒక స్టాఫ్ నర్స్, నైట్ వాచ్‌మెన్, కాంటినెంట్ వర్కర్‌ను నియమించాల్సి ఉన్నా అలా జరగలేదు. ఇక 108 వాహనాన్ని భద్రపరిచేందుకు షెడ్ నిర్మించలేదు. దీంతో ఆరోగ్య సేవల్లో మేటిగా నిలిచి కాయకల్ప, ఎన్‌క్వాస్ అవార్డులు దక్కించుకున్న ఈ ఆస్పత్రికి వచ్చే వారికే కాక విధులు నిర్వర్తించే ఉద్యోగులకూ తిప్పలు తప్పడం లేదు.

వైద్యులు, సిబ్బంది నియామకం ఏది?

ఆస్పత్రిలో ఇద్దరు రెగ్యులర్ వైద్యులు ఉండగా.. అందులో ఒకరు జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీంతో కాంట్రాక్టు ప్రాతిపదికన ఓ వైద్యురాలిని నియమించారు. కానీ, ఆమె సైతం ఉన్నత చదువులకు వెళ్లనున్నట్లు సమాచారం. అలాగే, ఇద్దరు స్టాఫ్ నర్సుల్లో ఒకరు కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారు. కాగా, సుజాతనగర్ పీహెచ్‌సీ పరిధిలో సుజాతనగర్, వేపలగడ్డ, సీతంపేట, పాతఅంజనాపురం, సర్వారం, సింగభూపాలెం, విద్యానగర్-1, విద్యానగర్-2, బాబూక్యాంప్, రాంనగర్, చుంచుపల్లి, ఏబీ నగర్.. ఇలా 12 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. వాటి పరిధిలో కూడా మొదటి, రెండో ఏఎన్‌ఎంల కొరత వేధిస్తోంది. చాలా చోట్ల ఏఎన్‌ఎంలు లేక వైద్యం అందటంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. పీహెచ్‌సీ పరిధిలో 50 వేల వరకు జనాభా ఉండగా.. ఆరు పడకలే ఉండటంతో వైద్యం అందించడం ఉద్యోగులకూ కష్టమవుతోంది. అయితే, జూలూరుపాడులో 32 పడకలు ఉండగా.. సమీపానే జిల్లా కేంద్రం కొత్తగూడెం కూడా ఉండడంతో సుజాతనగర్ ఆస్పత్రిలో పడకలు పెంచడం లేదని తెలుస్తోంది. ఏదిఏమైనా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందిని సరిపడా నియమించి 24 గంటల పాటు వైద్యం అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సిబ్బందిని నియమించాలి



24 గంటల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినా అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించలేదు. దీంతో ఫలితం ఉండటం లేదు. ఎక్కువగా గిరిజనులున్న ప్రాంతమిది. జ్వరాలు, ఇతర వ్యాధులు, ప్రమాదాల బారిన పడిన వారు చికిత్స కోసం వస్తుంటారు. ఇకనైనా వైద్యులను నియమించి పడకలు పెంచాలి.

–ఉడుగుల శ్రీకాంత్, వేపలగడ్డ

వైద్యులు అందుబాటులో ఉండాలి



గ్రామాల్లోని సబ్‌సెంటర్లలో ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తే ఇబ్బంది ఉండదు. ఇది సీజనల్ వ్యాధులు వచ్చే కాలం. ఈ విషయాన్ని గుర్తించి వైద్యులు అందుబాటులో ఉండేలా చూస్తూ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలి. లేనట్లయితే ఇబ్బందులు తప్పవు.

–బాదావత్ రాంకుమార్, సీతంపేటబంజర

సిబ్బందిని నియమించాల్సి ఉంది



సుజాతనగర్ ఆస్పత్రిని 24 గంటలుగా అప్‌గ్రేడ్ చేసిన మాట వాస్తవమే. అయితే, ఇక్కడ కావాల్సిన సిబ్బందిని నియమించాల్సి ఉంది. సిబ్బంది నియామకం జరగగానే 24 గంటలపాటు వైద్య సేవలు అందుతాయి. ఏఎన్‌ఎంల ఖాళీల విషయమై ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం.

–జేవీఎల్ శిరీష, డీఎంహెచ్‌ఓ

వాహనదారులకు కౌన్సెలింగ్



కొత్తగూడెంటౌన్: ప్రియదర్శిని కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బుధవారం డీఎస్పీ రెహమాన్ సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్‌ఐ కె.నరేశ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్లు సరిగా లేని సుమారు 100 వాహనాలను పట్టుకొని ముందస్తు హెచ్చరికగా కొత్తగూడెం డీఎస్పీ ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామన్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రధానంగా పోలీస్ శాఖలో మార్పు రావాలని, పోలీస్ స్టిక్కర్ వేసుకుని నంబర్ ప్లేట్ లేని వాహనాలను ప్రత్యేకంగా సీజ్ చేసి సుమారు రూ.2000 జరిమానా విధించామని చెప్పారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

కొత్తగూడెంటౌన్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. బుధవారం ప్రియదర్శిని కళాశాలలో కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ ఎం.కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాదక ద్రవ్యాలు, సోషల్‌మీడియా, మహిళల భద్రత, సైబర్ నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నయూమ్, రమేశ్, శంకర్ పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగుల అందజేత..

లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పరిధిలోని 15 మంది వీధి వ్యాపారులకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ చేతులమీదుగా గొడుగులు అందజేశారు. షేక్ దస్తగిరి, మెరిశెట్టి మోహన్‌రావు, అముదాల వెంకటనర్సయ్య, లగడపాటి రమేశ్, మోడెం మోహన్‌రావు, పల్లపోతు వాసు, కూర శ్రీధర్, కోనేరు నాగేశ్వరరావు, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

అత్తకు తలకొరివి పెట్టిన కోడలు



తలకొరివి పెడుతున్న సంధ్య

సింగరేణి(కొత్తగూడెం): అత్తకు తలకొరివి పెట్టిన ఘటన బుధవారం రుద్రంపూర్‌లో వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి.. బుర్ర తిరుపతమ్మ (65) కుమారుడు బుర్రా సురేశ్, కోడలితో కలిసి రుద్రంపూర్‌లోని క్లబ్ ఏరియాలో నివాసముంటున్నారు. నరేశ్ ఆరేళ్ల కిందట మృతిచెందాడు. కాగా, అనారోగ్యంతో తిరుపతమ్మ మంగళవారం రాత్రి మృతిచెందింది. దీంతో ఆమె కోడలు సంధ్య తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

సెలవుదినంగా ప్రకటించాలి

ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పలువురు వక్తలు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవుదినం (పబ్లిక్ హాలిడే)గా ప్రకటించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకనుగుణంగా నృత్యాలు చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. కొన్ని చోట్ల కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పాల్వంచ: భీంకు నివాళులర్పిస్తున్న నాయకులు



పాల్వంచరూరల్: నృత్యం చేస్తున్న ఆదివాసీలు



జూలూరుపాడు: ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు



టేకులపల్లి: పాతలచ్చగూడెంలో భీంకు నివాళి



ఇల్లెందు: మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

పాల్వంచ మండలంలో..

పాల్వంచరూరల్: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలోని కొమురంభీం భవనంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. సోయం సత్యనారాయణ, కుర్సం రమేశ్, ఆరెం ప్రశాంత్, కాకా పృథ్వీరాజ్, వాసం ప్రసాద్, పూనేం అభిషేక్, పర్సిక కిరణ్, తురసం ధనరాజ్, సెర్పి పాపారావు, మడకం వెంకట్రావు, తుర్సం శివ, సోయం బాలు, తుర్సం నర్సింహారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు. బండ్రుగొండ, ఉల్వనూరుల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నిమ్మల రాంబాబు, కుంజ రమేశ్, తాటి రాధ, లలిత, భద్రమ్మ, మల్లమ్మ, వాసం రుద్ర, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ: పాల్వంచలో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో ఎర్రా కామేశ్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, మార్గమ్మ, మంజు, సీఐ వినయ్‌కుమార్, సోయం సత్యనారాయణ, కుర్సం రమేశ్, ఆరెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బొర్రా తిరుపయ్య, పి.బాలరాజు, కృష్ణయ్య, తెల్లం నరసింహారావు, మల్కం సాములు, సంగం నాగరాజు, అరెం రామయ్య, ఎడ్లపల్లి వీరభద్రం, ఎడ్లపల్లి కళాశ్రీ, కొడెం సీతాకుమారి, సోడె శ్రీరామ్, మడి రవి, తెల్లం మహేశ్, బచ్చల లక్ష్మయ్య, పూనెం సూరయ్య, ముక్తి వెంకటేశ్వర్లు, కె.మహేశ్, ఈసాల వెంకటేశ్వర్లు, సిద్దెబోయిన రామ్మూర్తి, దొడ్డా రామారావు, సిద్దెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో కల్తీ సత్యనారాయణ, కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, ఇర్ప లక్ష్మీనారాయణ, ఈసాల ఉపేందర్, కుంజా సాంబశివరావు, మోకాళ్ల శ్రీనివాసరావు, పూనెం స్వప్న, మాడె మధు, జబ్బ విజయలక్ష్మీ, నీలమయ్య, సంపత్, నగేశ్, కోరం చిట్టిబాబు, నరసింహారావు, వాసం రామకృష్ణదొర, దుగ్గారపు వీరభద్రం, గోవర్ధన్, వసంత్, బలరాం, ప్రసాద్, అశోక్, నాగేంద్ర, సాంబయ్య, రత్నం, సతీశ్, పాపమ్మ, అంజయ్య పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందు: ఇల్లెందులో నిర్వహించిన కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య, ఈసం నర్సింహారావు, వట్టం కన్నయ్య, గొగ్గెల రామస్వామి, బుగ్గ రామనాథం, జోగా రాంబ్రహ్మం, చాట్ల శ్రీనివాసరావు, రమేశ్, కబ్బాకుల రవి, చాపల రమేశ్‌బాబు, కుర్సం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగాను పాటించండి..



మాట్లాడుతున్న ఏరియా జీఎం జాన్‌ఆనంద్

ఇల్లెందు: కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉద్యోగులంతా అనుసరించాలని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల ఇళ్లపై ఆగస్టు 13 నుంచి 15 వరకు జెండా ఎగురవేయాలన్నారు. అనంతరం అధికారులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, బి.వెంకటేశ్వర్లు, జీవీ మోహన్‌రావు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం..

సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్-మంథనిలో బీటెక్‌లో ప్రవేశానికి మిగిలిన సూపర్ న్యూమరీ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. అధికారుల పిల్లలకు 14, ఉద్యోగుల పిల్లలకు 12 సీట్లు ఉన్నాయని చెప్పారు. సివిల్ ఇంజనీరింగ్‌లో 6, మెకానికల్ ఇంజనీరింగ్-6, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్-10, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్-10 సీట్లు ఉన్నాయని, 14న కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూ ఉంటుందని వివరించారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి

సుజాతనగర్/సింగరేణి(కొత్తగూడెం)/టేకులపల్లి/పాల్వంచరూరల్/జూలూరుపాడు: పేదల సొంతింటి కల నెరవేర్చేలా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకునే గడువు పొడిగించాలని తెలంగాణ గిరిజన సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్‌రాథోడ్ డిమాండ్ చేశారు. సుజాతనగర్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. దరఖాస్తుకు మూడు రోజుల గడువే ఇవ్వడంతో పేదలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దరఖాస్తులు నిరంతరం స్వీకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు మూడు రాందాస్‌నాయక్, కత్తి వెంకన్న, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ శివరాం పాల్గొన్నారు. అలాగే, కొత్తగూడెంలో 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ మాట్లాడుతూ.. వైన్స్ టెండర్లకు నెల గడువు ఇచ్చి గృహలక్ష్మి దరఖాస్తుకు మూడు రోజుల గడువే ఇవ్వడం సరికాదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి గడువు పొడిగించి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో రావిశెట్టి పద్మ, అసోద శైలజ, తీట్ల దివాకర్, జానీ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, గృహలక్ష్మి పథకం దరఖాస్తుకు 15 రోజుల గడువు పెంచాలని సీపీఐ, ప్రజాపంథా నాయకులు గుగులోతు రాంచందర్, జర్పుల సుందర్ టేకులపల్లిలో విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. అలాగే, టేకులపల్లిలో జరిగిన సమావేశంలో ఎన్డీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచడమేకాక రైతుల రుణాలు మాఫీ చేయాలని, సీతారాం ప్రాజెక్టు నీటిని రోళ్లపాడు రిజర్వాయర్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, డి.ప్రసాద్, ఎట్టి నర్సింహారావు, గుగులోతు రాంచందర్, బానోతు వెంకట్రావు, ధరావత్ వెంకన్న, ధర్మపురి రవి పాల్గొన్నారు. కాగా, గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలనే డిమాండ్‌తో ప్రజాపంథా ఆధ్వర్యాన జూలూరుపాడు తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు జాటోత్ కృష్ణ, బానోత్ ధర్మా, వై.గోపాల్‌రావు, రాయల సిద్ధు తదితరులు పాల్గొన్నారు. అలాగే, పాల్వంచ తహసీల్దార్ వినయశీలకు న్యూడెమోక్రసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు జక్కుల రాంబాబు, వీరమల్ల ఉమ, లక్ష్మారెడ్డి, సోమ వినోద, కొల్లు సుమలత పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

సుజాతనగర్/జూలూరుపాడు: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువుకు రెండ్రోజులే ఉండటంతో ఆదాయ, కులధ్రువీకరణ పత్రాలు సమకూర్చుకునేందుకు మీ సేవ కేంద్రాల్లో ప్రజలు బారులు దీరారు. జూలూరుపాడు మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని మీ సేవ కేంద్రాల వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

ప్రపంచశాంతి కోసం కృషి చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, జేవీవీ బాధ్యులు

పాల్వంచ: ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని, విద్యార్థి దశ నుంచే శాంతి పరిరక్షణను అలవాటు చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, స్టార్ చిల్డ్రన్స్ హైస్కూల్ కరస్పాండెంట్ పుష్పలత అన్నారు. బుధవారం హిరోషిమా నాగసాకి డే పురస్కరించుకుని పట్టణంలో స్టార్ చిల్డ్రన్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 1945లో నాటి అమెరికా.. జపాన్‌పై ఆటంబాంబు విసిరి లక్షా ఇరవైవేల మంది మరణానికి కారణం అయ్యారన్నారు. కార్యక్రమంలో వీరభద్రం, భాస్కర్‌రావు, శ్రీనివాసరెడ్డి, ప్రశాంతి, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రావు, పక్కన శాంతి

చుంచుపల్లి: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బాదావత్ శాంతి అధ్యక్షతన బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాదాసీదాగా జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల పరిధిలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్ శాంతి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు సూచించే సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ మంగమ్మ, ఎంపీఓ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల తీరు మారకుంటే ఆందోళనలే..



మాట్లాడుతున్న లక్కినేని సురేందర్‌రావు

టేకులపల్లి: ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదును నిలిపివేసి నిరుపేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని పీఏసీఎస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నేత లక్కినేని సురేందర్‌రావు ఆరోపించారు. బుధవారం అఖిలపక్షం నేతలతో కలిసి టేకులపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పీఎం కిసాన్, రైతుబంధు, ఆసరా ఫించన్ డబ్బులు ఖాతాల్లోకి రాగానే వ్యవసాయ రుణాల బాకీ కింద జమ చేసుకోవడం సరికాదని, ఈ తీరు మారకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో బ్యాంకుల ఎదుట ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో గుడిపూడి మోహన్‌రావు, ధర్మపురి వీరబ్రహ్మాచారి, కల్తి వెంకటేశ్వర్లు, కదుదుల వీరన్న పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

అధ్వానంగా రహదారి..



ప్రశ్నించాల్సిన అధికారి: లఖన్‌నాయక్, ఆర్‌అండ్‌బీ ఏఈ

సెల్ నంబర్: 98663 09579

జూలూరుపాడు – కొమ్ముగూడెం గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. జూలూరుపాడు, సాయిరాంతండా, దండుమిట్టతండా, పడమటనర్సాపురం, మాచినేనిపేటతండాల్లో ప్రధాన రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. పడమటనర్సాపురంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు మరింత ఇబ్బందిగా ఉంది. చిన్న వాహనాల నుంచి పెద్ద వాహనాల వరకు నిత్యం రాకపోకలు కొనసాగించే ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

–జూలూరుపాడు